# ఉద్యమ్ రిజిస్ట్రేషన్ ఒక్కరోజు శిక్షణ కార్యక్రమం విజయవంతం



**కొత్తగూడెం ఏప్రిల్ 15 95 న్యూస్**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో నిర్వహించిన ఉద్యమ్ రిజిస్ట్రేషన్ ట్రైనింగ్ లో జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి, డిస్టిక్ రూరల్ డెవలప్మెంట్ ఏజెన్సీ (డి.ఆర్.డి.ఏ), అధికారి యం. విద్యాచందన హాజరయ్యారు. డి ఆర్ డి ఏ – ఎస్ సి ఆర్ పి ఆధ్వర్యంలో ఉద్యమ్ రిజిస్ట్రేషన్పై ఒకరోజు శిక్షణ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డి ఆర్ డి ఓ ఎం. విద్యాచందన హాజరయ్యారు.
ఈ సందర్భంగా విద్యా చందన మాట్లాడుతూ, ప్రతి మండలంలో వీఓఏలు మరియు గ్రామ సంఘాల పాలకవర్గ సభ్యులకు ఉద్యమ్ రిజిస్ట్రేషన్పై అవగాహన కల్పించేలా ఒక్కరోజు శిక్షణ కార్యక్రమాలు తేది: 16,17 ఏప్రిల్ –2026 నిర్వహించాలని ఆదేశించారు. ఉద్యమ్ రిజిస్ట్రేషన్ ద్వారా పీఎంఈజీపి మరియు పి ఎం ఎఫ్ ఎం ఈ వంటి కేంద్ర ప్రభుత్వ పథకాల కింద వ్యాపారులకు సబ్సిడీ ఆధారిత ఆర్థిక సహాయం పొందే అవకాశం ఉంటుందని ఆమె వివరించారు.
ఈ కార్యక్రమం ద్వారా మండల స్థాయిలో ఉద్యమ్ రిజిస్ట్రేషన్ను వేగవంతం చేసి, గ్రామీణ వ్యాపారులకు ప్రభుత్వ పథకాల లాభాలు చేరేలా చర్యలు తీసుకోవాలని అధికారులు నిర్ణయించారు.
ఈ శిక్షణ కార్యక్రమంలో ఏ టి ఆర్ డి ఓ– ఎస్ సి ఆర్ పి బి.నీలేష్ , జి ఎం డి ఐ సి శ్రీ.మధుసూదన్ రెడ్డి , ఈడీసీ మేనేజర్ వసంత , డి పి ఎంలు, జిల్లా సమాఖ్య అధ్యక్షులు, ఏపిఎంలు, సిసిలు, మండల అకౌంటెంట్లు మరియు నాన్–ఫార్మ్ సి ర్ పిలు పాల్గొన్నారు.

# విద్యార్థులకు ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన సదస్సు



**95 న్యూస్ పరిగి**
రోడ్డు భద్రత వారోత్సవాల సందర్భంగా పరిగి మండలం జాఫర్ పల్లి గ్రామంలోని ప్రైమరీ స్కూల్ , మోడల్ స్కూల్ విద్యార్థులకు ట్రాఫిక్ నిబంధనల, ప్రమాదాల నివారణపై అవగాహన సదస్సులు, ప్రతిజ్ఞా కార్యక్రమాలు నిర్వహించిన పరిగి పోలీస్ శాఖ. ఈకార్యక్రమంలో ఏఎస్ఐ గోపాల్,జంగయ్య, గ్రామ సర్పంచ్ మహేష్ కుమార్,వార్డు సభ్యులు, ఉపాధ్యాయుడు జంగయ్య, స్కూల్ ప్రిన్సిపల్ భాగ్యలక్ష్మి, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# రోడ్డు భద్రతపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమ సదస్సు




**95 న్యూస్ దోమ**
99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం లో భాగంగా బుధవారం దోమ మండలం బొంపల్లి ఉన్నత, ప్రాథమిక పాఠశాలల విద్యార్థులకు రోడ్డు భద్రత ప్రమాదాల నివారణ అంశం పై డ్రాయింగ్, వ్యాస రచన పోటీలు నిర్వహించడం జరిగింది. ఈ పోటీలలో మతిన్, కీర్తన, అభిత, ప్రేమ, విష్ణు గెలుపొందారు, పాఠశాల ముందు రోడ్డు పై జిబ్రా క్రాసింగ్ వేయడం జరిగింది. గ్రామం లో రోడ్డు భద్రత పై అవగాహన కలిగిస్తు ర్యాలీ నిర్వహించారు.గెలుపొందిన విద్యార్థులకు దోమ మండల ఎంపీడీవో గ్యామా, దోమ ఎస్ఐ. వసంత్ జాదవ్, ఎంఈఓ వెంకట్,సర్పంచ్ విజయపవన్, బహుమతి ప్రదానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు షఫీ, గ్రామ కార్యదర్శి మీనా, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, యువకులు,పోలీస్ సిబ్బంది, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు శాలువాతో సన్మానాలు

**95 న్యూస్/ మహమ్మదాబాద్**
ఇంటర్ మీడియట్ ఫలితాలు విడుదల తర్వాత అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన వి ద ా ్య ర ్ ధ ు ల న ు ప్రోత్సహించేందుకు ఘనంగా సన్మానాలు. మహమ్మదాబాద్ మండల ప్రభుత్వ జూనియర్ కళాశాల మొదటి సంవత్సరం విద్యార్థులు



కె.నవనీత ఎంపీసీ ఇంగ్లీష్ మీడియం మిర్కులు 428/ 470 , సపోరా తపస్సు బైపిసి తెలుగు మీడియం, ఇంగ్లీష్ మీడియం 416/440,రెండవ సంవత్సరం ఉత్తీర్ణులైన విద్యార్థులు ఎజుజ ఇంగ్లీష్ మీడియం డి.సవిత 975/1000, దీఙూజ పి.వర్షిత 962/1000,పీూజ ఎన్.శ్రీదేవి 895/1000, జజుజ. ఏ. హిందూ ప్రియ 858/1000 ప్రతిభ సాధించిన విద్యార్థులకు సన్మానం చేసిన కళాశాల వైస్ ప్రిన్సిపాల్ పాషా,గ్రామ సర్పంచ్ రామ్ లాల్, డిసిసి నెంబర్ అనంతయ్య, మాజీ ఎంపీపీ శాంతి రంగ్యా, ఉపసర్పంచ్ పవన్, మాజీ కో ఆప్షన్ వార్డు సభ్యులు రహీం, కేశవులు , వేణు గౌడ్, కళాశాల ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు

# 11వ వార్డు అంగన్వాడీలో గ్రాడ్యుయేషన్ డే

**95 న్యూస్ పరిగి**
పరిగి మున్సిపల్ పరిధిలోని ఇంద్ర నగర్ కాలనీలో గల అంగన్వాడి భవనంలో పోషణ్ పక్వాడ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ సక్కుబాయి అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన 11వ వార్డ్ కౌన్సిలర్ ఎండీ. ఎజాస్. వారు మాట్లాడుతూ.. అంగన్వాడిలో ప్రభుత్వం చే సరఫరా చేయబడుతున్న పోషక ఆహారాలను ప్రతి ఒక్క గర్భిణీ స్త్రీ చిన్నపిల్లలు సద్వినియోగం చేసుకోవాలని తద్వారా పిల్లల్లో పోషకాహార విలువలు పెంపొందుతాయని తెలపడం జరిగింది. అందులో భాగంగా అంగన్వాడీలో గ్రాడ్యుయేషన్ డే అనే





కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో చిన్న పిల్లలకు గ్రాడ్యుయేషన్ పట్టాలు ఇచ్చి సత్కరించినారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి సూపర్వైజర్ సింధు, 11వ వార్డు నాయకులు నాగరాజ్ , అనిల్, మీనాజ్, అంగన్వాడి ఆయా అనుసూజ,11వ వార్డు గర్భిణీ స్త్రీలు, బాలింతలు పాల్గొనడం జరిగింది.

# రోడ్డు భద్రతా నియమాలు పాటించండి: చేగుంట ఎస్సై చైతన్య రెడ్డి

**95న్యూస్ చేగుంట ప్రతినిధి 15/04/26,**
రోడ్డు వారోత్సవాల్లో భాగంగా పీఎం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చేగుంట విద్యార్థులు చేగుంట పాఠశాల నుండి గాంధీ చౌరస్తా వరకు ర్యాలీ నిర్వహించి, మానవహారం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా చేగుంట ఎస్సై చైతన్య రెడ్డి మాట్లాడుతూ ప్రజలందరూ రోడ్డు భద్రత నియమాలు పాటించినప్పుడే, రోడ్డు ప్రమాదాలను నివారించగలుగుతామని, మద్యం తాగి వాహనాలు నడప రాదని, అతివేగం కూడా ప్రమాదాల







కారణమవుతాయని, ద్విచక్ర వాహనాలు నడిపేవారు హెల్మెట్ ధరించాలి వారన్నారు. ఈ కార్యక్రమంలో చేగుంట ఎంఈఓ నీరజ, ఎస్సై 2 బిక్య నాయక్, పోలీస్ సిబ్బంది వెంకటేష్,మహేష్,సిద్దు,రవి, ఉపాధ్యాయులు చల్లా లక్ష్మణ్, గర్దాస్ మనోహర్ రావు, రావుల వెంకటేష్, ఉమామహేశ్వరి, సరస్వతి తదితరులు పాల్గొన్నారు

# పరిగి ప్రీమియర్ లీగ్ (ప్రాూ) ను ప్రారంభించిన ఎమ్మెల్యే





**95 న్యూస్ పరిగి**
పరిగి పట్టణంలో నిర్వహిస్తున్న పరిగి ప్రీమియర్ లీగ్ (ప్రాూ) క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి హాజరయ్యారు. ప్రజా ప్రతినిధులు,స్థానిక నాయకులతో కలిసి టోర్నమెంట్ను ప్రారంభించారు. ఈ సందర్భంగా క్రీడాకారులకు ప్రోత్సాహకంగా ఎమ్మెల్యే రూ.50 వేల నగదు అందించారు. అనంతరం క్రీడాకారులు,నిర్వాహకులను అభినందిస్తూ యువత క్రీడల్లో ముందుకు రావాలని ఆకాంక్షించారు. ఈకార్యక్రమంలో పరిగి పట్టణ అధ్యక్షులు ఎర్రగడ్డ పల్లి కృష్ణ,నాయకులు కుడుముల వెంకటేష్,మున్సిపల్ వైస్ చైర్మన్ హనుమంతు కమల్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ అయూబ్, మున్సిపల్ కౌన్సిలర్లు ఆరిఫ్ పటేల్, యూసుఫ్, ఎజాస్, అక్బర్, శ్రీనివాస్ గుప్తా,నాయకులు వెంకటరామిరెడ్డి, షోయాబ్, కుమ్మరి స్వామి, అజ్మీర్, అశోక్,సర్వర్ తదితరులు పాల్గొన్నారు.

# CDPO రేష్మ చేతుల మీదుగా మొబైల్ పంపిణీ





డిజిటల్ అంగన్వాడీ – పిల్లల భవిష్యత్తుకు భరోసా!
లక్షెట్టిపేట్ జణూూ కార్యాలయం బోర్డు, అంగన్వాడీ టీచర్లు కార్యక్రమంలో కూర్చుని ఉండటం
"మహిళా శిశు సంక్షేమ శాఖ వారి ఆధ్వర్యంలో, మంచిర్యాల జిల్లా లక్షెట్టిపేట్ జణూూ కార్యాలయంలో అంగన్వాడీ టీచర్ అక్కచెల్లెళ్లకు డిజిటల్ సాధికారత కల్పించే దిశగా స్మార్ట్ ఫోన్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు."
జణూూ రేష్మ మేడమ్ అంగన్వాడీ టీచర్లకు స్మార్ట్ ఫోన్ బాక్స్ అందిస్తున్న దృశ్యాలు, టీచర్లు నవ్వుతూ ఫోన్ తీసుకుంటున్న క్లోజప్స్
జణూూ రేష్మ మేడమ్ గారి చేతుల మీదుగా ఈరోజు జణూూ ఆఫీస్లో మొబైల్ ఫోన్ల పంపిణీ జరిగింది. ఈ ఫోన్ల ద్వారా పిల్లల ఎదుగుదల, పౌష్టికాహారం, గర్భిణీ స్త్రీల సమాచారం అంతా ఆన్లైన్లో నమోదు చేసే వీలు కలుగుతుంది."
పేర్లు రాయడం, లెక్కలు వేయడం, రిపోర్టులు పంపడం... మా పని పిల్లలతో ఉండాలి, కానీ సగం టైం పేపర్లతోనే పోయేది. ఈరోజు జణూూ ఆఫీస్లో మా అందరికీ స్మార్ట్ ఫోన్ ఇచ్చారు. ఇక ఒక్క క్లిక్తో అంతా రికార్డ్ అయిపోతుంది. మిగిలిన టైం మా పిల్లల కోసం, వాళ్ళ ఆరోగ్యం కోసం కేటాయించవచ్చు.
ఫోన్లు అందుకున్న టీచర్లందరూ జణూూ రేష్మ మేడమ్ గారితో కలిసి గ్రూప్ ఫోటో
మా పనిని గుర్తించి, మాకు సాంకేతికతను అందించిన ప్రభుత్వానికి, జణూూ రేష్మ మేడమ్
సంక్షేమ ప్రభుత్వం – మహిళా సాధికారతే లక్ష్యం
డిజిటల్ అంగన్వాడీ పిల్లల భవిష్యత్తుకు భరోసా!
మంచిర్యాల జిల్లా లక్షెట్టిపేట్ జణూూ ఆఫీస్లో, జణూూ రేష్మ మేడమ్ గారి చేతుల మీదుగా అంగన్వాడీ టీచర్లకు స్మార్ట్ ఫోన్ల పంపిణీ జరిగింది. డిజిటల్ అంగన్వాడీ దిశగా ప్రభుత్వం మరో ముందడుగు. సంక్షేమ ప్రభుత్వం – మహిళా సాధికారతే లక్ష్యం!"

# బస్సులో జరిగే ప్రమాదాల పై ప్రయాణికులకు పలు సూచన లు

**స్టేషన్ ఫైర్ ఆఫీసర్ ఎం. సేవ్యా నాయక్**



**95 న్యూస్ పరిగి**
ఏప్రిల్ 14 నుండి 20 వరకు జరగబోయే అగ్నిమాపక వారోత్సవాలలో భాగంగా బుధవారం పరిగి బస్టాండ్ నందు వాల్ పోస్టర్స్ ఆవిష్కరించిన అనంతరం ఆర్టీసీ డిపో మేనేజర్ కృష్ణ మూర్తి,గోపాల్ స్టేషన్ మేనేజర్ ఇతర అధికారులకు, ఆర్టీసీ సిబ్బందికి, ప్రయాణికులకు బస్సులలో జరిగే అగ్నిప్రమాదల గురించి ప్రమాదం జరిగినప్పుడు బస్సు నుండి ఏవిదంగా తప్పించుకోవాలి,మంటలను ఏ విధంగా ఆర్పివేయలి తీసుకోవాల్సిన జాగ్రత్తలు, నివారణ చర్యల గురించి తెలుపడం జరిగింది. ౼జ అధికారులకు,అగ్ని ప్రమాదం జరిగిన వెంటనే అగ్నిమాపక శాఖ టోల్ ఫ్రీ నెంబర్ 101 లేదా 8712699358 కు కాల్ చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్టేషన్ ఫైర్ ఆఫీసర్ ఎం.సేవ్యా నాయక్, ఎం. గురువా రెడ్డి, పి.మొగులయ్య , ఎం.
రఘురామ్ రెడ్డి,పి.వెంకటేశం, బి.వెంకటయ్య పాల్గొన్నారు.

**టీడీపీ నేషనల్ వర్కింగ్ ప్రెసిడెంట్ మరియు పొలిట్ బ్యూరో ఎక్స్ అఫిషియో మెంబరు గా నియమితులైన శ్రీ నారా లోకేష్ గారికి శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే శ్రీ బేబినాయన గారు..**



యువగళం పాదయాత్రతో యువతలో సరికొత్త ఉత్సాహాన్ని నింపిన యువనేత శ్రీ నారా లోకేష్ గారు నేషనల్ వర్కింగ్ ప్రెసిడెంట్ మరియు పొలిట్ బ్యూరో ఎక్స్ అఫిషియో మెంబరుగా నియమింపబడడం పట్ల హర్షం వ్యక్తం చేసిన గౌరవ శాసనసభ్యులు శ్రీ ఆర్.వీ.ఎస్.కె.కె.రంగారావు (బేబీ నాయన) గారు.. కార్యకర్తలే పార్టీకి బలం అన్న సిద్ధాంతాన్ని నమ్మి, కష్టపడిన ప్రతి కార్యకర్తకు సముచిత స్థానం కల్పించాలనే సంకల్పంతో ముందుకు సాగుతున్న శ్రీ నారా లోకేష్ గారు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు.

